క్లుప్తంగా

గ్రంథాలయ నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు



మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

చిలుకూరు : చిలుకూరు బాపూజీ శాఖా గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి మండల పరిషత్ నుంచి రూ.5లక్షలు మంజూరు చేసినట్లు ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో భవన నిర్మాణంకు రూ.5లక్షల మంజూరు ప్రొసీడింగ్‌ను చైర్మన్, కార్యదర్శి అంబాల వెంకటేశ్వర్లు, పిల్లుట్ల కృష్ణయ్యకు ఆమె అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు జానిమియా, ఎంపీడీఓ ఈదయ్య, సర్పంచ్ కొడారు బాబు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, గుండు వెంకటేశ్వరు పాల్గొన్నారు.

జీఓ 142ను రద్దు చేయాలని ఆందోళన



ఆందోళన చేస్తున్న వైద్యులు, సిబ్బంది

కోదాడరూరల్ : వైద్య, ఆరోగ్యశాఖలో హేతుబద్ధీకరణ పేరుతో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కార్యాలయాల ఎత్తివేతకు, సిబ్బంది బదిలీలకు ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నంబర్ ఎంఎస్ 142ని రద్దు చేయాలని సోమవారం కోదాడ పట్టణంలోని గాంధీ విగ్రహం ఎదుట వైద్యులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జీఓ రద్దు కమిటీ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ నిరంజన్, డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి మాట్లాడుతూ.. 142జీఓతో వైద్య ఆరోగ్యశాఖ ఉనికిని కోల్పోతుందన్నారు. కార్యక్రమంలో యాతాకుల మధుబాబు, డాక్టర్ విజయ్, డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ ధర్మతేజ, డాక్టర్ నవ్య, ముక్కా శ్రీను, మహేష్, కృష్ణా, అంజయ్య, డాక్టర్ వైష్ణవి, ఫర్వీన్ తదితరులు ఉన్నారు.

సమస్యలపై రాజీలేని పోరాటం

కోదాడ : ఎల్ఐసీ ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తామని కోదాడ లియాఫీ అధ్యక్షుడు కె.మోహన్‌రెడ్డి అన్నారు. ఏజెంట్ల యూనియన్ లియాఫీ 57వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం పట్టణంలోని బాలాజీనగర్‌లోని సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. అనంతరం గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ పరిధిలోని శనగల రాధాకృష్ణ దివ్యాంగుల కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూనియన్ బాధ్యులు మల్లేష్, సొందిమియా, వెంకటాద్రి, కాంతారావు, రమణారెడ్డి పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలి



గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న మహిళలు

హుజూర్‌నగర్ : మహిళా రిజర్వేషన్ బిల్లును 2024 ఎన్నికల్లో అమలు చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లీశ్వరి డిమాండ్ చేశారు. సోమవారం సమాఖ్య ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పట్టణంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి ఇచ్చి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాళ్లు సుందరి పద్మ, జూలకంటి లక్ష్మమ్మ, గౌర్రె లక్ష్మి, నాగమణి, మంగమ్మ, లక్ష్మీకాంతం, జాన్‌బీ, సత్యవతి, సుశీల, మాజీ ఎంపీటీసీ గుండా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట ధర్నా చేస్తున్న జర్నలిస్టులు

కోదాడ : అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలను ఇవ్వడంతో పాటు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గింజల అప్పిరెడ్డి కోరారు. సోమవారం పట్టణంలో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టడానికి వెంటనే మీడియా రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఐజేయూ జిల్లా కమిటీ అధ్యక్షుడు బాదె రాము, జర్నలిస్టులు సలిగంటి మురళి, పల్లపు శ్రీనివాస్, ఆవుల మల్లిఖార్జున్, అలుగూరి హరినాథ్, సంపత్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు గాంధీజీకి ఘన నివాళి

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో మహాత్మాగాంధీ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో గాంధీజీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు, అధికారులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కోదాడ : గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే పద్మావతి, నాయకులు



హుజూర్‌నగర్ : గాంధీజీ, శాస్త్రీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి తదితరులు



కోదాడ : గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



హుజూర్‌నగర్‌రూరల్ : గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ, తదితరులు



మునగాల : ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ బిందు అధికారులు



మఠంపల్లి : పెదవీడులో గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ సయ్యద్ బీబీ



నడిగూడెం : గాంధీజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



చిలుకూరు : ఎంపీడీఓ కార్యాలయంలో పాల్గొన్న ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీడీఓ, నాయకులు



కోదాడరూరల్ : గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు



నేరేడుచర్లలో వాసవి, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో పూలమాలలు వేస్తున్న సభ్యులు



మోతె : తహసీల్దార్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న తహసీల్దార్



హుజూర్‌నగర్ : మున్సిపల్ కార్యాలయంలో పూలమాల వేస్తున్న చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి



హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ సలీమా



నేరేడుచర్ల : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర సమరయోధురాలుకు సన్మానం

మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

● ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



హుజూర్‌నగర్ : సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో రూ.8లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణాన్ని అన్ని హంగులతో ఆదర్శంగా నిలుపుతానన్నారు. ఫణిగిరిగుట్ట వద్ద ఇళ్ల పంపిణీలో రిజర్వేషన్ కల్పించాలని దివ్యాంగులు కలిసి ఎమ్మెల్యేకు విన్నవించారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన దేమునకొండ పద్మ కుటుంబాన్ని పరామర్శించారు. తొలుత మేళ్లచెరువుకు చెందిన పలువురు నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్‌చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్ అట్లూరి మంజుల హరిబాబు, పార్టీ పట్టణ అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, జేఎస్‌డీ సైదులు, పలువురు నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

క్రిమినల్ కేసులకు మూలం ఆస్తి తగాదాలే



ఖైదీలకు పండ్లు పంపిణీ చేస్తున్న జడ్జీలు శ్యామ్‌కుమార్, మారుతీప్రసాద్

హుజూర్‌నగర్ : క్రిమినల్ కేసులకు మూలం ఆస్తి తగాదాలేనని సీనియర్, జూనియర్ సివిల్ జడ్జీలు శ్యామ్‌కుమార్, మారుతీప్రసాద్ అన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని సబ్‌జైలులో ఖైదీలను ఉద్దేశించి వారు మాట్లాడారు. జైలులో ఉన్న ఖైదీలు కోర్టు కస్టడీలోనే ఉంటారని, వారి యోగక్షేమాల బాధ్యత కోర్టులదేనని అన్నారు. జైలు జీవితం అంటే మానసిక పరివర్తన కేంద్రం అన్నారు. ఏదైనా సమస్యకు సంబంధించి న్యాయస్థానంలో న్యాయవాదులను నియమించుకొని కోర్టు ఫీజు చెల్లించి దావా దాఖలు చేయడానికి కంటే ముందు న్యాయ సేవాధికారిక సంస్థ నందు దరఖాస్తుచేసుకుంటే నోటీసులు పంపైనా పైసా ఖర్చు లేకుండా సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సబ్ జైలు సూపరింటెండెంట్ మంగ్తా, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, రాఘవరావు, నర్సింహారావు, నాగేష్‌రాథోడ్, ప్రవీణ్‌కుమార్, జైలు సిబ్బంది సీతరామచంద్రరావు, సైదులు, జనార్దన్, శ్రీనివాసరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల ఆందోళన



కోదాడ : గాంధీ విగ్రహం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు, నాయకులు

కోదాడ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ఉన్న గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. 8నెలల క్రింత రూ.2వేల వేతనం పెంచుతామని చెప్పి నేటికి అమలు చేయలేదని వారు వాపోయారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ముత్యాలు, వెంకటనారాయణ, అన్నపూర్ణమ్మ, కుసుమ ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మఠంపల్లి : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు సయ్యద్ రన్‌మియా డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన సమ్మెలో ఆయన పాల్గొని నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. మధ్యాహ్న భోజనం వంటకు సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని, కోడిగుడ్లు, కందిపప్పు ప్రభుత్వం సరఫరా చేయాలన్నారు. పెంచిన రోజువారి కూలీ జూన్ నెల నుంచి ఇవ్వాలని, కార్మికులందరికీ ఐడీ కార్డులు ఇచ్చి రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు లచ్చిరాం, మధ్యాహ్న భోజన కార్మికులు శాంతకుమారి, గోవిందమ్మ, సాలమ్మ, సత్యావతి, పద్మ, లక్ష్మి, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల సమస్యలపై నిరంతర పోరాటం



నూతన కార్యవర్గ సభ్యులతో నాయకులు

హుజూర్‌నగర్ : యువత, నిరుద్యోగుల సమస్యలపై ఏఐవైఎఫ్ సంఘం నిరంతరం పోరాడుతుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు అన్నారు. సోమవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ పట్టణ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీళ్లు నిధులు నియామకాల పేరుతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం యువతకు, నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలను కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యిందన్నారు. అనంతరం సంఘం పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చుక్క హరీష్, ఉపాధ్యక్షుడిగా దొంతగాని మణి, ప్రధాన కార్యదర్శిగా జక్కుల సందీప్, సహాయ కార్యదర్శిగా చక్రాల నాగరాజు, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్లావుల రమేష్, నాయకులు సందీప్ వెంకన్న, మధు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



అన్నదానం ప్రారంభిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

హుజూర్‌నగర్ : పేదలకు అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉంటుందని లయన్స్ క్లబ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా చైర్మన్ సుందరి నాగయ్య, పొంచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పిన్నని కోటేశ్వరరావు, క్లబ్ క్యాబినెట్ అసిస్టెంట్ సెక్రటరీ మాశెట్టి శ్రీనివాసు అన్నారు. సోమవారం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో లయన్ సుందరి నాగయ్య ఆర్థికసాయంతో రోగులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు కోలా నాగేశ్వరరావు, రాంప్రసాద్, పిన్నని సంపత్‌వర్మ, పిన్నని ప్రభావతి, జోనల్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.

మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

మఠంపల్లి : గిరిజనులు ఇంటింటా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సర్పంచ్ ధరావత్ సునీతా లాలూనాయక్ అన్నారు. సోమవారం మండలంలోని కామంచికుంటతండాలో 20మంది గిరిజనులకు మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణం ఆర్థిక సాయం చెక్కులను ఆమె పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సైదానాయక్, సుక్కోనాయక్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలి

● మాజీ ఎమ్మెల్యే పద్మావతి



గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మావతి తదితరులు

కోదాడ : ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని, తెలంగాణలో అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి రాబోతున్నామని మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతి అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రధాన రహదారి వెంట ఆమె గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇవ్వనున్న ఆరు గ్యారెంటీలపై ప్రజలకు వివరించారు. సబ్బండ వర్గాల సంక్షేమం ఈ ఆరు గ్యారెంటీలతో సాధ్యపడుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 70కి పైగా స్థానాల్లో విజయం సాధించి అధికారంలోకి వస్తుందని, కోదాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, వంగవేటి రామారావు, పారా సీతయ్య, యాదగిరి, కాంపాటి శ్రీనివాస్, గరిణె శ్రీధర్, బాగ్దాద్, బాజాన్, సైదిబాబు తదితరులు పాల్గొన్నారు.

మీడియా రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలి

హుజూర్‌నగర్ : ప్రభుత్వం మీడియా రక్షణ చట్టాన్ని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఎదుట ఆ సంఘం నాయకులు నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇండియాలో ప్రభుత్వం మీడియా కమిషన్ ఏర్పాటు చేయడంతో పాటు దేశంలోని జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలన్నారు. అంతే విధంగా జర్నలిస్టులకు రైల్వే పాసులను పునరుద్ధరించాలని, హైదరాబాద్‌తో పాటు ఇతర జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అందించాలని, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా యూనియన్ నాయకులు దేనుమకొండ శేషంరాజు, దేవరం రాంరెడ్డి, కీత రామనాథం, బసవోజు శ్రీనివాసాచారి, రామకృష్ణ, చంద్రశేఖర్, రమేష్‌బాబు, అంజయ్య, వెంకటరెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టెట్ మినహాయించి పదోన్నతులు కల్పించాలి



మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి

కోదాడ : 2010 కన్నా ముందు నియామకం జరిగి సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇచ్చి పదోన్నతులు కల్పించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముప్పాని కృష్ణారెడ్డి కోరారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ఎన్‌సీటీఈ నుంచి ఐదు సంవత్సరాల మినహాయింపు కోరాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో బడుగుల సైదులు, సీహెచ్.భిక్షం, పి.కోటయ్య, రామనర్సయ్య, హనుమంతరావు, దుర్గాప్రసాద్, డీఎస్ స్వామి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలి



పంచాయతీ సిబ్బందిని సన్మానిస్తున్న సర్పంచ్

గరిడేపల్లి : ప్లాస్టిక్‌ను నిషేధించేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మాగాంధీ జయంతిని నిర్వహించారు. అనంతరం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన మల్టీపర్పస్ సిబ్బందిని సత్కరించారు. అనంతరం గ్రామ సభను ఏర్పాటు చేసి ప్లాస్టిక్ నిషేదంపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ మౌలానా, గ్రామ కార్యదర్శి సురేష్, ఫీల్డ్ అసిస్టెంటు మేకపోతుల సరితగౌడ్, వార్డు సభ్యులు మన్నెం రాంరెడ్డి, పిట్ట జానకమ్మ, కోఆప్షన్ సభ్యులు బొంత వెంకట్ రెడ్డి, ఏఎన్‌ఎం కవితల, అంగన్‌వాడీ, ఆశవర్కర్లు, పంచాయతీ సిబ్బంది, వీఓఏలు తదితరులున్నారు.

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



సమ్మెలో మాట్లాడుతున్న సైదులు

మునగాల : ఆశ వర్కర్ల సమస్యలపై ప్రభుత్వం చొరవ చూపి పరిష్కరించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి (కేవీపీఎస్) జిల్లా ఉపాధ్యక్షుడు నందిగామ సైదులు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఆశ వర్కర్ల చేపట్టిన సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఆశవర్కర్లకు రూ.18వేల వేతనం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించి హెల్త్‌కార్డులు అందజేయాలని కోరారు. పదవీ విరమణ అనంతరం రూ.5లక్షలు ఇవ్వాలని, అర్హులైన ఆశవర్కర్లను రెండో ఏఎన్‌ఎంలుగా గుర్తించాలన్నారు. ఈ డిమాండ్లను తక్షణమే ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆశవర్కర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేపు సర్వసభ్య సమావేశం

మోతె : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అక్టోబర్ 4న (బుధవారం) మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ ముప్పాని ఆశా అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వెంకటాచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు 10గంటలకు హాజరుకావాలని కోరారు.

విద్యార్థుల ప్రతిభ

నడిగూడెం : మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన రణబోతు హేమనాథ్‌రెడ్డి, రణబోతు జైదీప్‌రెడ్డి ఈనెల 1న నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన యోగాసన పోటీల్లో ప్రతిభ కనబరిచారు. అండర్ 10, అండర్ 12 విభాగాల్లో ఉమ్మడి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొంది రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.

బీజేపీ గెలుపునకు కృషి చేయాలి

హుజూర్‌నగర్ : నియోజకవర్గంలో బీజేపీ గెలుపునకు కృషి చేయాలని బీజేపీ బూత్ ప్రవాస్ యోజన ఇన్‌చార్జ్ వంగవీటి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ మండల ప్రవాస్ యోజన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ, అనుబంధ సంఘాల కమిటీల నిర్మాణం, పని విధానంపై సమీక్ష నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇంటి రవి, గోపి, నాగేంద్రచారి, శ్రీను, సోమరాజు, ఉపేందర్, విజయ్, రవి, నరసింహారావు, ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

బీసీలకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం

గరిడేపల్లి : బీసీలకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం కావాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ దూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్య్రం వచ్చి 75ఏళ్లు అవుతున్నా బీసీలపై నేటి వివక్షత చూపిస్తున్నారని, బీసీలను పాలకులకు పట్టించుకోవడంలేదన్నారు. బీసీల మధ్య ఐక్యత లేకపోవడం ప్రధాన కారణమన్నారు. బీసీ బంధును అమలు చేయాలన్నారు.

అర్హులకే పథకాలు అందజేయాలి

మునగాల : ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారులకే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సోమవారం మండలంలోని రేపాలలో సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి బ్రహ్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం పార్టీ మండల కమిటీ సభ్యుడు తుమ్మ సతీష్ మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గోగిరెడ్డి వెంకటరెడ్డి, వార్డు సభ్యులు సొంపంగు అక్కమ్మ, గ్రామస్తులు గంట వెంకన్న, రామస్వామి, ముత్తయ్య పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

నేరేడుచర్ల : సూర్యాపేట పట్టణంలో ఈనెల 9న నిర్వహించే సీపీఐఎంఎల్ ప్రజా పంథా పార్టీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వాస పల్లయ్య కోరారు. సోమవారం మండల కేంద్రంలో సభకు సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కరుణాకర్, సత్తెమ్మ, సంధ్య, హుస్సేన్, మరియమ్మ, రమణ, చెన్నమ్మ, రంగయ్య, లక్ష్మయ్య, సుజాత, లక్ష్మి ఉన్నారు.

పార్టీని బలోపేతం చేయాలి

మఠంపల్లి : బీఆర్‌ఎస్ పార్టీని గ్రామాల్లో మరింత బలోపేతం చేయాలని, అందుకే గ్రామగ్రామాన బూత్‌స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, జెడ్పీటీసీ బానోతు జగన్‌నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆ పార్టీ బూత్‌స్థాయి సమావేశాల్లో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహలక్ష్మి, దళితబంధు, రైతుబంధు, రుణమాఫీ, రైతుబీమా తదితర సంక్షేమ పథకాలను ఇంటింటికీ ప్రచారం చేయాలని కార్యకర్తలకు సూచించారు. సమావేశంలో మాజీ ఎంపీపీ కొండానాయక్, సర్పంచ్‌లు మన్నెం శ్రీనివాసరెడ్డి, కృష్ణానాయక్, రామారావునాయక్, విజయారవినాయక్, పార్వతి, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, కొమ్ము సైదులు, రామచంద్రయ్య, కుర్రి సైదులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.